నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

13 గురువారం, జూన్ 2024 పేజీలు: 08


## కిల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

### ఏడిఏ వి. వెంకట సుబ్బయ్య



వేంపల్లె మేజర్ న్యూస్: రైతులకు నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ముద్దనూరు వ్యవసాయ సహాయ సంచాలకులు వి. వెంకట సుబ్బయ్య(ఏడిఏ) హెచ్చరించారు. బుధవారం వేంపల్లె మండల వ్యవసాయ అధికారి రాజేంద్ర ప్రసాద్ తో కలిసి విత్తన దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆయా దుకాణాల్లో విత్తనాలు, ఎరువుల నిల్వలు, స్టాకు రిజిస్ట్రర్, ప్రిన్సిపుల్ సర్టిఫికెట్లు, స్టాకు బోర్డులు పరిశీలించారు. అలాగే ఏయే కంపెనీల ద్వారా వస్తున్నాయనే విషయాలపై ఆరాతీసారు. అంతేకాకుండా రైతులకు నకిలీ విత్తనాలను అమ్మరాదని, కొనుగోలుపై విధిగా రసీదు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, దుకాణ యజమానులు, రైతులు పాల్గొన్నారు.

## వైద్య సేవలు అందిస్తా..!

### ఎ.పి. సెట్‌లో 98 ర్యాంకు



కడప, మేజర్‌న్యూస్ : రాజుపాలెం మండలం అర్కట వేముల గ్రామానికి చెందిన చిట్టి బోయిన గురుచరణ్ యాదవ్ ప్రభుత్వం నిర్వహించిన ఎ.పి. సెట్ పరీక్షలలో 98 ర్యాంకు సాధించడం జరిగింది. తండ్రి బాలగురుస్వామి ఈయన చాపాడు పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తల్లి మహేశ్వరి గృహిని వీరి తనయుడు గురుచరణ్ యాదవ్ ఎ.పి. సెట్ పరీక్షలలో 98 ర్యాంకు సాధించడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. తమ కుమారుడు కష్టపడి చదివి మంచి ర్యాంకు సాదించాడని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి మాట్లాడుతూ నాపై తల్లిదండ్రులు ఉంచిన నమ్మకాన్ని కాపాడుకుంటానని వైద్య విద్యను అభ్యసించి పేదలకు వైద్య సేవలు అందిస్తానని తెలిపారు.

# రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేసిన రాముడు


**చరిత్ర సృష్టించిన రాంప్రసాద్ రెడ్డి - శ్రీకాంత్ రెడ్డి పై నా గెలుపు కాదు... జగన్మోహన్ రెడ్డి పై నా గెలుపు**

**రాయచోటి ప్రజలకు ఊపిరి ఉన్నంతవరకు రుణపడి ఉంటా - రాయచోటికి పరిశ్రమలు రావాలని ఆశిద్దాం**

**సంబరాలు చేసుకున్న రాయచోటి ప్రజలు**

మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అనే నేను శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని భారతదేశ సార్వభౌమాధికారాన్ని సమగ్రతను కాపాడుతానని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా నా కర్తవ్యాలను శ్రద్ధతో అంతఃకరణ శుద్ధితో నిర్వహిస్తానని భయం కాని, పక్షపాతం కాని, రాగద్వేషాలు కాని లేకుండా రాజ్యాంగాన్ని, శాసనాలను అనుసరించి ప్రజలందరికి న్యాయం చేస్తానని దైవ సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను

4 లో



# నేడే మోగనున్న బడిగంట



కమలాపురం,మేజర్‌న్యూస్: వేసవి సెలవుల అనంతరం తెరుచుకోనున్న బడితలుపులు!సకాలంలో యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు అందేనా? మరి నూతన ప్రభుత్వంలో విద్యకు ప్రాధాన్యత దక్కేనా! ఉత్కంఠ భరితంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు.కమలాపురం, మేజర్ న్యూస్. వేసవి సెలవుల అనంతరం పాఠశాలల తలుపులు తెరుచుకోనున్నాయి. విద్యార్థులందరూ పాఠశాలలకు హాజరయ్యేందుకు సన్నద్ధమైనారు. అయితే ఒక ప్రక్క ప్రైవేటు పాఠశాలలు అధిక ఫీజులతో మోత మోగిస్తుంటే మరొక పక్క ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు ఎంతమటుకు అందుతాయో అనేది విద్యార్థుల తల్లిదండ్రులలో తీవ్ర ఉత్కంఠ నెలకొన్నది. గత వై.ఎస్.ఆర్. ప్రభుత్వంలో నాడు-నేడు క్రింద పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఇంగ్లీషు మీడియం విద్యకు అప్పటి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చినది. అదే విధముగా సకాలంలో పాఠ్యపుస్తకాలు అందించడంతో పాటు, స్కూళ్లకు ఎన్నో వసతులు కల్పించడం జరిగింది. అయితే ఇప్పటి ప్రభుత్వం ఏమైనా మార్పులు చేర్పులు చేస్తుందా లేదా అనేది తల్లిదండ్రులలో సందేహం నెలకొంది. అయితే కొత్త ప్రభుత్వం స్కూ లు పిల్లలకు ఇచ్చే చిక్కీల కవర్లను మార్పు చేయడం జరిగింది. గత ప్రభుత్వం వై.సి.పి. రంగులతో పాటు జగన్ బొమ్మను ముద్రించగా ప్రస్తుతం ప్రభుత్వ రాజముద్రతో చిక్కీల కవర్లను రూపొందించారు.అలాగే వాటిపై జగనన్న గోరు ముద్ద అని ఉండగా వాటిని కూడా తొలగించారు. నేటి నుంచి పాఠశాలలు పున:ప్రారంభం అవుతున్నాయి. విద్యార్థులకు చిక్కీలతో పాటు, కోడిగుడ్లు, రాగి పిండి సరఫరా చేయనున్నారు. అయితే ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యం అధిక ఫీజులను కొత్తగా ఏర్పడే ప్రభుత్వం ఎంతవరకు అరికట్టుతుందో విద్యార్థుల తల్లిదండ్రుల్లో చర్చనీయాంశమైంది.

## చురుగ్గా నైరుతి రుతుపవనాలు

### మండలంలో విస్తారంగా వర్షం



రాజుపాళెం, మేజర్‌న్యూస్: ఈ ప్రాంతంలో చురుగ్గా నైరుతి రుతుపవనాలు పయనించడం వల్ల వర్షాలు కురుస్తున్నాయి.బుధవారం మధ్యాహ్నం మండలంలో విస్తారంగా ఓ మోస్తరు వర్షం కురిసింది. రైతులు ఎక్కువగా పొలాల్లో దుక్కులు దున్నుకోవడం వల్ల కురిసిన వర్షం అంతానేలలో ఇంకిపోతుంది.ద్రోణి ప్రభావంతో గుర, శుక్రవారం లో కూడా మంచి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలుపుతున్నారు. ఎగువ ప్రాంతంలోని కర్ణాటక రాష్ట్రంలో కూడా అనుకున్న మేర వర్షాలు కురుస్తున్నాయి దివనున్న తుంగభద్ర,జూరాల రిజర్వాయర్ కు వరద నీరు వచ్చి చేరుతోంది. అయితే ఆశించడమేరా వరద నీరు రావడంలేదని తెలుస్తోంది వచ్చే జూలై మాసంలో మంచి వర్షాలు కురిస్తే ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద నీటితో రిజర్వాయర్లో సమృద్ధిగా నీరు చేరే అవకాశాలు

7 లో

# మారూటే సపరేటు అంటున్న యానిమేటర్లు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా బుధవారం పులివెందుల పట్టణంలోని స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఎల్ఈడి స్క్రీన్ ను ఏర్పాటు చేశారు. ఎల్ఈడి స్క్రీన్ అయితే ఏర్పాటు చేశారు కానీ వీక్షించడానికి ప్రేక్షకులు లేక గ్యాలరీ మొత్తం ఖాళీ కుర్చీలతో దర్శనమిస్తూ కనిపించింది. ఒకవైపు సీఎం ప్రమాణ స్వీకారం వీక్షించడానికి వచ్చిన యానిమేటర్లు ఒక మూల కూర్చుని డబ్బులు లెక్కబెడుతూ కనిపించారు. ఇది చూసిన కొంతమంది ప్రభుత్వం ఎంతో ఖర్చు పెట్టి ప్రమాణ స్వీకారం తిలకించాలని ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేస్తే వాటిని తిలకించకుండా గుంపులు గుంపులుగా కూర్చుని వ్యవహారాలు చేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా పులివెందుల నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో కూడా అనేక ఆరోపణలు రావడం జరిగింది.

# చంద్రబాబు ప్రమాణ స్వీకార సందర్భంగా టిడిపి శ్రేణులు ఘనంగా సంబరాలు




చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం కొత్త బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా టిడిపి శ్రేణులు భారీ ఎత్తున ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తూ చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబరాలు జరుపుకోవడం జరిగింది అక్కడికి వచ్చిన అతిథులకి మరియు పేద వారికి భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం కూడా చేపట్టడం జరిగింది చంద్రబాబు నాయుడు కి ఆ దేవదేవుడు మంచి జరిగే విధంగా దీవించాలని వారు కోరడం జరిగింది పార్టీ కోసం నిరంతరంగా కష్టపడుతూ పార్టీ రాష్ట్రంలో అధికారం రావడానికి ఒక కార్యకర్తలుగా చిట్వేలి లో అద్భుతంగా పని చేశారని అందువలనే చిట్వేలలో భారీ మెజారిటీ సాధ్యమైందని కార్యకర్తలను కొనియాడారు. కార్యక్రమంలో సి కందుల వారి పల్లి మాజీ సర్పంచ్ బాలు రామాంజనేయులు నాయుడు కాకర్ల సుబ్బరాయుడు అలియాస్ లారీ సుబ్బరాయుడు నాగార్జున ఈరా బత్తిన హరిప్రసాద్ హరి ప్రసాద్ మహిళా అధ్యక్షులు ఆదిలక్ష్మి సి.కందులవారిపల్లి సర్పంచ్యామల శ్రీదేవి పాల్గొన్నారు

# ముస్లిం మైనార్టీలకు ప్రాధాన్యత



నందలూరు మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గంలో ముస్లిం మైనార్టీలకు ప్రాధాన్యత కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రోడ్లు భవనాల అభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ గడికోట గుల్జార్ భాష, అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, రాష్ట్ర బీసీ నాయకులు హిమగిరినాథ్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేసిన ఫరూక్ను కలిసి సత్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అఫ్జల్ ,షేక్ మౌలానా,షేక్ దాదా పీర్ పాల్గొన్నారు.

# బీసీజీ టీకా వేయించండి టీబి వ్యాధిని నివారించండి



నందలూరు మేజర్ న్యూస్ సి జి టీకా వేయించి టీబి వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల ప్రభుత్వ వైద్యాధికారి శరత్ కమల్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక పీహెచ్సీ నందు వైద్య ఆరోగ్య సిబ్బందితో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం వయోజనులకు 60 సంవత్సరములు వయస్సు నిండిన వారి అందరికీ, 18 సంవత్సరాల వయసు నిండి 60 సంవత్సరాల వయసులోపు ఉండిన వారికి, 5 సంవత్సరాల క్రిందట టి. బి వ్యాధి వచ్చి తగ్గిన వారికి, షుగర్ వ్యాధిగ్రస్తులకు, పొగ త్రాగుతూ చాలించిన వారికి, ఇప్పుడు పొగ త్రాగేవారికి, టీబి వ్యాధిగ్రస్తులతో ఎక్కువ సంబంధాలు ఉన్నవారికి, బాడీ మాస్ ఇండెక్స్ 18 కంటే తక్కువ ఉన్నవారికి, బీసీజి టీకాలు వేయడం జరుగుతుందని అన్నారు. కావున మండల పరిధిలోని గ్రామ ప్రజలు బీసీజీ టీకావేయించుకోవాలని ఆయన సూచించారు . బీసీజీ టీకా వేయించుకొనుట వలన ఎటువంటి హాని ఉండదని. ప్రతి సోమవారం, గురువారాలలో బీసీజీ టీకాలు గ్రామాల లో, ప్రతి రోజు ప్రాథమిక కేంద్రంలో వేస్తారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్ విశ్వనాథ్ ,వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పులివెందులలో తెలుగు యువత సంబరాలు



పులివెందల టౌన్. మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పులివెందుల పట్టణంలోని స్థానిక 23 వార్డ్ నందు పట్టణ తెలుగు యువత మాజీ ప్రధాన కార్యదర్శి షేక్.సమద్ ఆధ్వర్యంలో 4 వ సారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్రబాబునాయుడు కి శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెదేపా నాయకులు కాంపల్లె గంగాధర్ రెడ్డి, జనసేన ఉమర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒకవైపు సంక్షేమం, మరొకవైపు అభివృద్ధితో సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్, జోష్మహమ్మద్, షఫీ, గౌస్, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య



చెన్నూరు మేజర్ న్యూస్: ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల కేంద్రంలోని బ్రాహ్మణ వీధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.చెన్నూరు బ్రాహ్మణ వీధికి చెందిన సాధు మహేష్ (22) గత కొన్ని సంవత్స రాలుగా ఒంటరిగా జీవితం గడుపుతున్నాడు. తల్లితండ్రులు మరణించడంతో ఒంటరిగా ఉంటూ మెడికల్ కంపెనీలో పని చేస్తూ ఉండేవారన్నారు. మద్యానికి బానిసై మన స్థాపంతో ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని చనిపోయాడని తెలిపారు. గత రెండు రోజులుగా మహేష్ ఇంటి నుంచి దుర్వాసన వస్తూ ఉండడంతో చుట్టుపక్కల వారు బుధవారం ఉదయం తన ఇంటిలో పరిశీలిం చగా ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నట్లు గుర్తించి తమకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి వెళ్లి చూస్తే మృత దేహం కుళ్ళి, ఉబ్బి పోయి దుర్వాసన రావడం చూస్తే మృతి చెందిన సుమారు మూడు రోజులు అయినట్లు తెలిపారు. మృతదేహని డాక్టర్ స్పాట్ పోస్టుమార్టం చేసినట్లు తెలిపారు. మహేష్ మృతిపై అనుమానాలు లేవన్నారు.

# టిడిపి పొలిటి బ్యూరో సభ్యులు రామయ్యకు అభినందనలు

డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్



బద్వేల్ : మేజర్ న్యూస్: రాష్ట్ర రాజధాని మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ సెంట్రల్ ఆఫీస్ నందు బుదవారం టిడిపి పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య గారిని కడప పార్లమెంట్ సెల్ అధ్యక్షులు గన్నేపాటి మల్లేష్ తో కలిసి పామర్రు నియోజకవర్గంలో వర్ల కుమార్ రాజా గెలిచి నందుకు శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ బద్వేల్ నియోజకవర్గం నాయకుడు డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్ సూర్య పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరిగిన ఎన్నికలలో ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మోడీజీ ప్రపంచవ్యాప్తంగా రాజకీయ సునామిని సృష్టించిన నరేంద్ర మోడీ గారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార వైసీపీని మట్టి కరిపించి కానీ విని ఎరుగని రీతిలో అధికార అధికార పార్టీని సింగిల్ డిజిట్ కు పరిమితం చేసిన ఏకైక రాజకీయ దురంధరుడు ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు అభినందనలు తెలిపారు. రాష్ట్రం అభివృద్ధిలో ఎంతో వెనకబడినప్పటికీ పరిపాలనలో అనుభవం లేని వైయస్ జగన్మోహన్ రెడ్డి తన పదవీకాలం అంతా ప్రతిపక్షాలపై అన్నిరకాల కక్ష సాధింపులతో ఇబ్బందులు పెట్టి అందరి మనోభావాలను దెబ్బతీసి తన పబ్బం గడుపుకున్న జగన్మోహన్ రెడ్డిని రాష్ట్రంలో చైతన్యవంతులైన ప్రజలు తమ ఓటు ద్వారా జగన్మోహన్ రెడ్డికి తిరస్కరణ ఓటుతో బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. తన పరిపాలన విధ్వంసం ప్రతిపక్షాలపై పెతనం అక్ష సాధింపు లతో చేయడంతో ఉద్యోగులు సామాన్య ప్రజలు దళిత బహుజనులందరూ తమ ఓటుతో తిరుగులేని మరుపురాని మరువలేని ఓటమిని బహుమతిగా జగన్కు ఇచ్చి ఇంటికి పంపడం ఎంతో సంతోషించదగ్గ విషయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాముడికి మంత్రి పదవి రావడంతో యువకుల సంబరాలు



రామాపురం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యాబినెట్లో బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు ఆయన క్యాబినెట్లో రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి మంత్రి పదవి వరించడంతో మండలంలోని చిట్లూరు గ్రామం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గాలివీటి సురేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి తన అభిమాన ఉత్సాహాన్ని తెలియజేశారు ఈ కార్యక్రమం లో మండలంలోని తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జై రాముడు జై జై రాముడు అంటూ నినాదాలతో పెద్ద ఎత్తున బాణాసంచాలతో తన ఉత్సాహాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమమలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభి మానులు దేవనాథరెడ్డి రామకృష్ణ గౌడ్ యోగాంజనేయులు రెడ్డి వెంకట రమణారెడ్డి లక్ష్మయ్య సహదేవ రెడ్డి మాజీ సర్పంచ్ వెంకటరమణ దర్బార్ రమేష్ కుమార్ రెడ్డి ప్రకాష్ ప్రసాద్ మజ్జిగ వెంకట్రాం రెడ్డి పాల్గొన్నారు

# నూతన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన పార్టీ కార్యకర్తలు

కలసపాడు మేజర్ న్యూస్ : బద్వేల్ నియోజకవర్గం లోని కలసపాడు మండలం తెల్లపాడు గ్రామపంచాయతీలోని దళితవాడలో బుధవారం తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు రాష్ట అభివృద్ధి ప్రదాత నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి అభివందనాలు తెలిపే కార్యక్రమంలో తెల్లపాడు దళిత వాడలో సీఎం ప్లెక్సీకి పూలాభిషేకం చేశారు. ఈసందర్భంగా మహా నాయకుడు మా చంద్ర బాబు నాయుడు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో తెల్లపాడు మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి,టీడీపి నాయకులు ఓ సత్యం, పీ హరి, బి రోశిరెడ్డి , తీమోతి, బిజీవేముల సుధాకర్ రెడ్డి కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలు



బద్వేలు మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికలలో ఘన విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ ఆ పార్టీ కార్యకర్తలు తమ అధినేత ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం పెద్ద ఎత్తున ఆనందోత్సవాలు తెలుపుతూ స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో భారీ కేకను కట్ చేసి బాణాసంచా పేల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు ఎల్ఈడి స్క్రీన్ ల ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారోత్సవాన్ని ప్రదర్శిస్తూ తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు బద్వేలు పట్టణ మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంగళరెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ మంత్రి వీరారెడ్డి విగ్రహాన్ని కి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.అనంతరం నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వెంగల్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విజయం చారిత్రకమైందని ఢిల్లీ సైతం ఆంధ్రప్రదేశ్ వైపుకు చూసే విధంగా కూటమి జైత్రయాత్ర కొనసాగించిందని అన్నారు కేంద్ర మంత్రివర్గంలో ఆంధ్రప్రదేశ్కు సమీక్షిత స్థానం లభించడంతో పాటు కేంద్రంలో బిజెపి అధికారానికి కూటమి మద్దతు తప్పనిసరిగా కావడంవల్ల రాష్ట్రానికి రావలసిన అన్ని రాయితీలను పొందవచ్చని పరిశ్రమల స్థాపన రైల్వే జోను కడప ఉక్కు ఫ్యాక్టరీ వంటి కేంద్ర సహాయ ఆధారిత కార్యక్రమాలను చేపట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సువర్ణ అవకాశం లభించిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ మహబూబ్ బాషా (బిగ్ బాస్) సీనియర్ టిడిపి రూరల్ అధ్యక్షుడు టీవీఎస్ రవికుమార్ రెడ్డి న్యాయవాది పివిఎన్ ప్రసాద్ టిడిపి సీనియర్ నాయకుడు నరసింహులు నాయుడు మాజీ జెడ్పిటిసి దాదన భూపాల్ రెడ్డి తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు జహంగీర్ భాష తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సీ యాదవ్ తెలుగు విద్యార్థి సంఘం నాయకుడు సాయి శ్రీకాంత్ హబీబ్ పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీలేరు ప్రజల ఆశలపై నీళ్లు ల్లిన చంద్రబాబు నాయుడు

**పులి సత్యనారాయణ రెడ్డి**



పీలేరు మేజర్ న్యూస్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పీలేరు నియోజక వర్గం ప్రజల ఆశలపై నీళ్లు చెల్లారు. ఈ నియోజకవర్గ శాసన సభ్యుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి రాజకీయ చతురత అంగబలం, అర్థ బలం ఉన్న వ్యక్తి అని గత 45 సంవత్సరాల ఆయనకు రాజకీయ చరిత్ర ఉందని మంత్రివర్గంలో ఆయన కు స్థానం కల్పించక పోవడం నియోజకవర్గంలోని అందరూ ప్రజలు ఎన్నికలలో చాలా నిరాశతో ఉన్నారని రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కలికిరి క్రాస్ రోడ్ ధరణి హోటల్ అధినేత పులి సత్యనారాయణ రెడ్డి బుధవారం తెలిపారు. వైసిపి నాయకులు కిషోర్ కుమార్ రెడ్డితోపాటు సుమారు 50 మంది పై కేసులు పెట్టి జైలుకు పంపారని అయి నాను ఆయన ధైర్యంగా ఎదుర్కొన్నారు అని నాలుగు నెల మునుపు మదన పల్లి రోడ్డులో వేపుదు వేలు వద్ద జరిగిన ఎన్నికల ప్రచార సభకు సుమారు రెండు లక్షలు మంది హాజరయ్యారని. ఈ సమావేశానికి వచ్చిన చంద్రబాబు అతని పొగడ్తలతో ముంచెత్తారు అని ఎలటి రాజకీయం అనుభవంలేని రాయచోటి శాసనసభ్యు నికి మంత్రి పదవిని ఇవ్వడం పీలేరు ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు అని పులి సత్యనారాయణ తెలిపారు.

# ఏపీలో కొలువుదీరిన కూటమి ప్రభుత్వం

**మాకినేని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సంబరాలు**



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏపీలో టిడిపి,జనసేన,బిజెపి కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. నాలుగోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సహా 24 మంది బుధవారం మంత్రులుగా ప్రమాణం చేశారు.ఈ కార్యక్రమానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ,అమిత్ షా,ఇతర రాష్ట్రాల ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ శుభ సందర్భంగా పురస్కరించుకొని మదనపల్లి పట్టణంలోని ఈశ్వరమ్మ కాలనీలో క్లస్టర్ ఇన్చార్జి మాకినేని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు.బాణసంచా పేల్చి, కార్యకర్తలకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబు సారధ్యంలో ఏపీ అన్ని రంగాల్లో ముందుంజ వేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాజధాని అమరావతితో పాటు ఆంధ్రుల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాలను అర్హులందరికీ అందజేసి సంక్షేమ పాలన అందజేస్తా రన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆర్.కె.శ్రీనివాసులు, ఎం.బాలాజీ, పి.ప్రభాకర్, ఇడ్లీ రాజు, జయచంద్ర, మేస్త్రి రమణ, ఆర్ఎంపీ రామాంజులు, నాగేంద్ర,గయాజ్ బాషా, అమరనారాయణ, సైషాబ్, జాఫర్, ఎం.భారతి, ఎస్. మనిమాల,వెంకటలక్ష్మి,రత్న,పద్మమ్మ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు ప్రమాణం వేళ రాష్టంలో పండుగ వాతావరణం

**టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్.ఏ.మస్తాన్**



మదనపల్లె,మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మదనపల్లి పట్టణం లోని స్థానిక బెంగళూరు బస్టాండ్ నందు టీడీపీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు ఎస్.ఏ.మస్తాన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఇందులో భాగంగా ఎస్.ఏ.మస్తాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజానీకం యావత్తు అభివృద్ధిని కోరుకొని చంద్రబాబు నాయుడుకు ఆశీర్వాదాలు అందించి ఎన్డీఏ కూటమికి విజయం కట్టబెట్టారని గుర్తుచేశారు.ప్రధాని మోదీ ఆశీస్సులతో పవన్ కళ్యాణ్ సహకారంతో చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనరంజక పాలన సాగిస్తు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రెండు కళ్లుగా అమలు చేస్తారన్నారు.రాష్ట్రంలో నూతన ప్రభుత్వం కొలువుదీరిన వేళ ముఖ్యమంత్రికి,మంత్రివర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.నారా చంద్ర బాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని ఆకాంక్షించారు. యువత, నిరుద్యోగులు, మహిళలు, కార్మికులు, ఉద్యోగులు అందరికి మంచి జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పులి మహాలక్ష్మి, రాధమ్మ, దాదు, రేగడి ప్రసాద్ కుమార్ రాయల్, టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ అభిమానుల సంబరాలు

పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ అభిమానులు సంబరాలు చేసుకున్నారు. వెల్లటూరు గ్రామంలో నాయకులు అభిమానులు కేకును కట్ చేసి, స్వీట్లు పంచి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. చంద్రబాబు నాయుడు మంచి పరి పాలన అందించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాగమల్లారెడ్డి, అంజలి, సాంబశివరెడ్డి, వెంకట్రామిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటేశు, నాగభూషణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మైక్ సెట్ వితరణ చేసిన పూర్వ విద్యార్థులు



తొండూరు. మేజర్ న్యూస్: పులివెందుల నియోజకవర్గం తొండూరు మండల పరిధిలోని అగుడూరు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల కు పూర్వ విద్యార్థులు మైక్ సెట్ ను వితరణగా అందజేశారు. ఈ పాఠశాలలో 1992-1993 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు దాదాపు 21 వేల రూపాయలు విలువ చేసే మైక్ సెట్ మరియు ఇత్తడి దీపాలను ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు రాజ ప్రోత్సాహముతో అందజేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబు రెడ్డి తెలిపారు. వీరికి పాఠశాల సిబ్బంది గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామని పేర్కొన్నారు.

# చంద్రబాబు ప్రమాణ స్వీకారం రాష్ట్ర అభివృద్ధికి శ్రీకారం

**వెంకటేశ్వర చారి**



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం రాష్ట్ర అభివృద్ధికి శ్రీకరంగా భావించొచ్చననీ తెలుగుదేశం సీనియర్ నాయకులు వెంకటేశ్వర ఆచారి అన్నారు రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి చంద్ర బాబు ప్రమాణ స్వీకారానికి అశేష జన ప్రవాహం తరలిరావడం రావడం జనం మెచ్చిన నాయకుడు చంద్రబాబు అనుభవం ఉన్న నాయకుడిగా నవ్యాంధ్రకు రెండవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం హర్షించదగ్గ విషయమని రాష్ట్రంలో పెద్ద ఎత్తున మహిళా సంక్షేమ అభివృద్ధి అమరావతి రాజధాని నిర్మాణం చంద్రబాబుతోనే సాధ్యమని ప్రజల విశ్వసించి నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా రెండవసారి ప్రజల ఆశీర్వదించారని చంద్రబాబు ముఖ్యమంత్రిగా మంత్రిగా జనసేన ని పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కి మంత్రి పవన్ కళ్యాణ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు



# రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేసిన రాముడు

మొదటిపేజీ తరువాయి






రాయచోటి,మేజర్‌న్యూస్ : 72 సంవత్సరాల రాయచోటి నియోజక వర్గ చరిత్రలో మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చరిత్రను సృష్టించాడు. 2024 జరిగిన ఎన్నికల్లో మొట్టమొదటి సారిగా ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్నారు. ఉమ్మడి కడప జిల్లాలో 1952లో రాయచోటి నియోజక వర్గం ఏర్పడినది. అప్పటి నుంచి ఇప్పటి వరకు సుమారు 18 సార్లు ఎన్నికలు జరిగాయి. ఈ నియోజక వర్గంలో సీనియర్ నాయకులు సుగవాసి పాలకొండ రాయుడు 4 సార్లు ఎమ్మెల్యేగా, ఒక్క సారి ఎంపీగా పనిచేశారు. అనంతరం మండిపల్లి నాగిరెడ్డి 1985, 1989లలో రెండు సా ర్లు ఎమ్మెల్యేగా పనిచేశారు. అదే విధంగా మండిపల్లి నారాయణ రెడ్డి 1993, 1994లలో ఎమ్మెల్యేగా పని చేశారు. అనంతరం గడికోట శ్రీకాంత్ రెడ్డి 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా పని చేశారు. 2024లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతిలో శ్రీకాంత్ రెడ్డి ఓటమి చెందారు. నాటి నుంచి నేటి వరకు. రాయచోటి నియోజక వర్గంలో ఏ ఒక్కరికి మంత్రి పదవులు రాలేదు. ప్రస్తుతం మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి నారా చంద్రబాబు నాయుడు మంత్రి వర్గంలో చోటు కల్పించడంతో రాయచోటి చరిత్రలో మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేరును సువర్ణ అక్షరాలతో లిఖించాలి.

**రాజకీయ ప్రస్థానం:**

మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి 2003లో రాజకీయ ఆరంగ్రేటం చేశారు. మాజీ శాసన సభ్యులు దివంగత మండిపల్లి నాగిరెడ్డి కుమారుడు రాంప్రసాద్ రెడ్డి. రాముడు సోదరుడు మండిపల్లి నారాయణ రెడ్డి ఎమ్మెల్యేగా పనిచేశారు రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన రాంప్రసాద్ రెడ్డి ప్రజలకు సేవ చేస్తూ అపధలో ఉన్న వారికి తోడుగా ఉంటూ ప్రజల మన్ననలు పొందారు. 2012 ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఓడి పోయారు. అనంతరం 2014లో సమైక్యాంధ్ర పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం 2019లో వైఎస్ఆర్ పార్టీలో చేరి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డికి మద్దతుగా నిలిచారు. అనంతరం వైసిపిలో సముచిత స్థానం దక్కక పోవడం, జగన్ మోహన్ రెడ్డి నిరంకుశ పాలన నచ్చక 2021లో వైసిపి పార్టీని వీడి తెలుగు దేశం పార్టీలో చేరారు. రాంప్రసాద్ రెడ్డి ప్రజల్లో సౌమ్యుడిగా, నీతి నిజాయితీలకు మారు పేరు తెచ్చుకున్నారు. సుమారు 20 సంవత్సరాలుగా రాజకీయాల్లో కొనసాగుతూ రాయచోటి ప్రజలతో మమేకం అవుతూ వస్తున్నారు. ప్రజల పక్షాన పోరాడి పలు కేసుల్లో ఇరుక్కున్నారు.

**మంత్రిగా ప్రమాణం అనంతరం మీడియాతో మాట్లాడుతూ...**

రాయచోటి ఎమ్మెల్యేగా గెలుపొంది మొట్ట మొదటి సారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన రాయచోటి నియోజక వర్గ ప్రజలకు, రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, నారా లోకేష్ బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను వమ్ము చేయకుండా నిర్వర్తిస్తానని ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. పేద ప్రజల పక్షాన నిలబడి ఈ ప్రభుత్వంలో పనిచేయడానికి అవకాశం కల్పించిన రాయచోటి నియోజక వర్గ ప్రజలకు పాదాభివందనాలు తెలియజేశారు. ప్రజ లకు మేలు చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**రాయచోటికి పరిశ్రమలు తీసుకొస్తే మరింత అభివృద్ధి**

రాయచోటి నియోజక వర్గం నుంచి అన్నమయ్య జిల్లా కేంద్రంగా మారింది. ఈ నియోజక వర్గానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరిశ్రమలు తీసుకొని వస్తే రాయచోటి అన్ని విధాలా అభివృద్ధి చెందుతుంది. అభివృద్ధి చెందడంతో పాటు నిరుద్యోగ సమస్య కూడా తీరుతుంది. ఈ ప్రాంతం నుంచి చాలా మంది యువకులు కువైట్, సౌది అరేబియా, మస్కట్ దేశాలకు వెళ్లి జీవనం సాగిస్తున్నారు. అంతే కాకుండా చాలా మంది మైనార్టీ మహిళలు చదువుకొని ఉద్యోగాలు రాక బీడిలు చుట్టుకుంటూ మరికొంత మంది ప్రైవేటు దుకాణాల్లో పనిచేస్తున్నారు. కొత్తగా మంత్రి అయిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటికి పరిశ్రమలు తీసుకొని వచ్చి నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మేధావులు అంటున్నారు.

# ఏపీ టెట్ పరీక్ష ఫలితాలను విడుదల చేయాలి

## విద్యార్థి సంఘాల నాయకులు వినయ్ కుమార్

జమ్మలమడుగు మేజర్ న్యూస్ : గత రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీకి ఎలిజిబుల్ కావాలంటే ముందుగా టెట్ పరీక్షలను నిర్వహించడం జరిగిందని సిపిఎం పార్టీ నుంచి విద్యార్థి , యువజన సంఘాల బాధ్యుడు ఎ. వినయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ఎన్జీవో కార్యాలయంలో మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ కి ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ముందుగా టెట్ పరీక్షను ఫిబ్రవరి,27 ,2024 తేదీన నుంచి మార్చి, 9వ, తారీకు వరకు ఏపీ మొత్తం డీఎస్సీ అభ్యర్థులకు టెట్ అభ్యర్థులకు పరీక్ష లను నిర్వహించడం జరిగింది. ఇందులో లక్షల సంఖ్యలో పరీక్షలు రాయడం జరిగింది.ఈ పరీక్షలు మొత్తం అయిపోయిన తర్వాత చాలామంది పరీక్ష ఫలితాల కోసం ఎదురుచూస్తూ ఉన్నారు అంతేకాకుండా టెట్ పరీక్షతో పాటు డీఎస్సీ కి కూడా అందరూ ఒక్క పేపర్ కి 750 ? రూపాయలు చొప్పున డీఎస్సీ కి టెట్ కి లక్షల సంఖ్యల్లో వేల రూపాయలు పెట్టి ఆన్లైన్లో అప్లై చేసుకో వడం జరిగింది. అలాగే మార్చి నెలాఖరిలో డీఎస్సీ నిర్వహిస్తామని గత ప్రభు త్వం తెలుపగా ఎలక్షన్ కోడ్ రావడం వలన డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయ డం జరిగింది అంతేకాకుండా పెట్టు క్వాలిఫై అయిన అభ్యర్థులకు డీఎస్సీకి ప్రిపేర్ కావడానికి సరైన సమయం లేనందువలన వాయిదాలు వేయడం జరిగింది. ఈలోపు ఎలక్షన్ కోడ్ మొదలవడం జరిగింది ఎలక్షన్ కోడ్ ముగిసి న తర్వాత టెట్ ఫలితాలను విడుదల చేస్తామని తెలిపారు కానీ ఎలక్షన్ కోడ్ అయిపోయిన వారం రోజులు అవుతున్న ఇంకా టెట్ పరీక్ష ఫలితాలను విడు దల చేయలేదన్నారు పక్కనున్న తెలంగాణ రాష్ట్రంలో టెట్ పరీక్షను నిర్వహిచి పరీక్ష ఫలితాలను కూడా విడుదల చేయడం జరిగింది. కావున ఇప్పటికే కొత్తగా ఏర్పాటు అయిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం డీఎస్సీ అభ్యర్థులకు తొలి సంతకం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే డీఎస్సీ కంటే ముందుగా గత ప్రభుత్వం నిర్వహించినట్టు టెట్ పరీక్ష ఫలితాలను ఈ నూతన ప్రభుత్వం విడుదల చేయాలని తెలిపారు. ఈ ఫలితాల ద్వారా డీఎస్సీ అభ్యర్థు లకు కాస్త ఊరట కలిగించే విధంగా ఉంటుందని తెలిపారు. కావున వెంటనే ఏపీ టెట్ పరీక్ష ఫలితాలను విడుదల చేయాలని తెలిపారు.



# చంద్రబాబు పాలనలో దేశంలోనే అగ్రగామిగా ఆంధ్రప్రదేశ్

## మున్సిపల్ టీడీపీ ఇన్‌చార్జ్ వెంకటరామిరెడ్డి



పులివెందుల టౌన్, మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ ప్రతి ఒక్కరికి మినరల్ వాటర్‌ను అందిస్తామని మున్సిపల్ టీడీపీ ఇన్చార్జ్ మద్దూరు వెంకటరామిరెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణపల్లె గ్రామంలోని బీసీ కాలనీలో ఆయన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018లో అప్పటి రాజ్యసభ సభ్యుడు సీఎం సురేష్ నిధులతో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, 2019లో ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టడంతో ఆ ప్లాంట్ కనుమరుగైందన్నారు, ఇప్పుడు ఆ ప్లాటును వెంకట్రామిరెడ్డి తన సొంత నిధులు సుమారు 52,000 రూపాయలతో మర మ్మతులు చేపట్టి బుధవారం ఆ ప్లాంట్ ను మళ్లీ పునః ప్రారంభించారు. ఏ గ్రామంలో అయినా వాటర్ ప్లాంట్ లు లేకపోతే మా దృష్టికి తీసుకువస్తే అక్కడ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడంతో మళ్లీ ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే అగ్రగామిగా చేస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయ కులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన టీడీపి నాయకుల సంబరాలు



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బుధవారం విజయవాడలో ప్రమాణ స్వీకారం చేయుచున్న సం దర్భంగా పులివెందుల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు మారెడ్డి జోగిరెడ్డి, టీడీపి మున్సిపల్ ఇన్‌చార్జ్ వెంకటరామిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు భాష, కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో స్థానిక పూల అంగళ్ళ కూడలి వద్ద విజయోత్సవ సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆంధ్ర రాష్ట్రంలో సాధించిన విజయానికి, ఈరోజు అమరావతిలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా విజ యోత్సవ సంబరాలను నిర్వహించారు. ముందుగా పట్టణంలో బైక్ ర్యాలీని నిర్వహించి అనంతరం పూల అంగళ్ళ కూడలి లో బాణాసంచా కాల్చి కేకును కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మారెడ్డి జోగి రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భవిష్యత్తులో కనివిని ఎరుగని విజయాన్ని అందించారని పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన ఈ విజయవకాశాన్ని సద్వినియో గపరచుకొని ప్రజలకు సేవలు అందించాలని ఆయన పులివెందుల తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పులి వెందుల టీడీపి అధికార ప్రతినిధి పనిల్ రెడ్డి, గంగాధర్ రెడ్డి తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ప్రమాణ స్వీకారం సంబరాలు





ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువులో బుధవారం తంబళ్ల పల్లె టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నవ్యాంధ్ర రెండవ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా సంబరాలు అంబరాన్ని అంటాయి. ములకలచెరువు హై స్కూల్ నుండి జయ చంద్రారెడ్డి సారధ్యంలో వేలాదిమంది టిడిపితో పాటు జనసేన, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మధ్యలో కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్త లకు పంచిపెట్టారు, అనంతరం చంద్రబాబు, పవన్ కళ్యాణ్, జయచంద్ర రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తల ఊరేగింపుగా ములకలచెరువు జాతీయ రహదారి మీదుగా పెట్రోల్ బంక్ వరకు కొనసా గింది. కార్యకర్తలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి, పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి, జయచంద్ర రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి, మోదీ నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలతో ములకల చెరువు మారు మ్రోగింది. ఈ సందర్భంగా జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారి అన్ని వర్గా ల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో తంబళ్లపల్లి నియోజక వర్గంలోని 6 మండలాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గత వైకాపా పాలనలో తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఇసుక మాఫియా, మైనింగ్ మాఫియా, పేదల భూముల ఆక్రమణలపై చట్టబద్ధంగా విచారణ చేయించి వారు దోపిడి చేసిన ప్రతి పైసాను కక్కించి నిరుపేదలకు పంచి పెడతా మన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీతో పాటు కూటమి నాయకులపై వైకాపా నాయకులు చేసిన అరాచకాలు, దౌర్జన్యాలు, అక్రమ కేసుల పై చట్టపరంగా వారికి వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. నియోజకవర్గంలో తనకు అండగా నిలిచి ముందుకు నడిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి అహర్నిశలు కృషిచేసి ఆరు మండలాల ప్రజలకు అండగా నిలుస్తా నని హామీ ఇచ్చారు. ఈ సంబరాలలో భాగంగా ప్రత్యేక వాయిద్య బృందాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పెద్ద ఎత్తున బాణాసంచా పేలుళ్లు ప్రజల నాకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పాలగిరి సిద్ధ, బిజెపి నాయకులు గోపాల్ రెడ్డి టిడిపి నాయకులు మంత్రి గిరిధర్ రెడ్డి, కట్ట దొర స్వామి నాయుడు, కట్ట బాబు నాయుడు, తోట గిరిధర్, పి.మయిన్ భాష, చెన్నకృష్ణ, కేశవులు,కట్టా హరి,సరేంద్ర నాయుడు,రవి పాల్గొన్నారు.

## నిమ్మనపల్లెలో తెలుగుదేశం పార్టీ శ్రేణుల సంబరాలు



నిమ్మనపల్లె మేజర్ న్యూస్: ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, ఇతర మంత్రులు ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా బుధవారం నిమ్మన పల్లెలో బీజేపీ, టీడీపీ, జనసేన, నాయకులు సంబరాలు జరుపు కున్నారు. స్థానికంగా ఎన్టీఆర్ చిత్ర పటానికి తొలుత పూల మాల వేసి నివాళు లర్పిం చారు. అనంతరం బస్టాండుకు చేరుకుని పెద్ద ఎత్తున బాణాసంచా పేలుస్తూ కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. జై చంద్రబాబు, జైపవన్.. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

## చంద్రబాబు రాకతో తీరనున్న మైనారిటీల కష్టాలు

మహబూబ్ షరీఫ్




పీలేరు మేజర్ న్యూస్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బుధవారం బాధ్యతలు తీసుకున్న తర్వాత మైనారిటీల కష్టాలు తీర ఉన్నాయని ఆరు గ్యారెంటీలతోపాటు 13 హామీలను నెరవేరుస్తారని చంద్రబాబు నాయుడు ఆర్మీ ఆర్గనైజర్ కార్యదర్శి మహబూబ్ షరీఫ్ తెలిపారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం తరువాత పీలేరులో ఆయన కేక్ కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాక్షస పాలన అంతమైం దని ఇంకా అందరికీ మంచి రోజులేనని పరిశ్రమలతో పాటు ప్రాజెక్టులు నిర్మా ణం కూడా జరుగుతుందని తద్వారా రైతులు నిరుద్యోగులు బాగుపడ తారని మహబూబ్ షరీఫ్ తెలిపారు.

## తప్పిన పెను ప్రమాదం...!

# వర్షపు నీరును తోడిపోస్తుండగా అగ్ని ప్రమాదం







బద్వేలు మేజర్ న్యూస్: పట్టణములోని నెల్లూరు రోడ్డులో ఉన్న హిందుస్థాన్ పెట్రోలియం బంకులోకి వచ్చి చేరిన వర్షపు నీరును తొలగించే క్రమంలో అగ్ని ప్రమాదం జరిగింది అయితే సకాలంలో పెట్రోల్ బంకు సిబ్బంది స్థానికులు మంటలను ఆర్పి వేయడంతో తుటిలో పెను ప్రమాదం తప్పింది. సంఘటనకు సంబంధించి ఇటీవల పట్టణంలో అడపాదడప కురుస్తున్న వర్షాల వల్ల వర్షపు నీరు పెట్రోలు బంకులోని ట్యాంకులలో చేరింది ఈ అంశాన్ని తెలుసుకున్న పెట్రోల్ బంకు సిబ్బంది మోటార్ల సహాయంతో వర్షపు నీటిని బయటికి తర లించే క్రమంలో ఈ సంఘటన జరిగింది.వర్షపు నీటితోపాటు రోడ్డుపై వర్షపు నీరు పెట్రోలు ప్రవహిస్తున్నడంవల్ల దారి వెంట వెళ్లే పాదాచారులు ఎవరో సిగరెట్టు పీకను విసిరి వేయడంతో పెట్రోల్ ఒక్కసారిగా మండింది ఒకసారికే మండిది దీంతో స్థానికులు భయాందోళన చెందారు అయితే పెట్రోల్ బంకు సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను ఆర్పి వేశారు. పెట్రోల్ బంకు యాజమాన్యం నిర్లక్ష్యం వహించిందని పెద్ద ప్రమాదం జరిగి ఉంటే స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

పీలేరు ఎంజెఆర్ కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో జరిగిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని ఆ కళాశాల చైర్మన్ ఎంపి అవినాష్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మంగళవారం తెలిపారు.ఈమెగా జాబ్ మేళాకు 50కి పైగా వేర్వేరు కంపనీలు, 985 మందికిపైగా విద్యార్థులు హాజరయ్యారు.మేజిక్ బస్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో జరిగిన జాబ్ మేళాలో 398 మంది ఎంపికయ్యారని ఎంపికల అధికారి సందీప్ తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాల్లో పడకేసిన పారిశుద్ధ్యము

### పట్టించుకోని పంచాయతీ అధికారులు ...ఆవేదనలో గ్రామీణప్రజలు



కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు మండలంలోని పలు గ్రామ పంచాయతీలలోని తెల్లవాడు ఎస్సీ కాలనీ చెన్నుపల్లె పుల్లారెడ్డిపల్లి దళిత వాడ లలో పారిశుధ్యం పడకేసిందని గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో గ్రామపంచాయతీలకు కేటాయించిన పంచాయతీ కార్యదర్శులు నిధులు లేవన్న కారణంగా పంచాయతీల వైపు ముఖం చూపించక పోవడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు రోగాల బారి నపడి ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు మండలంలో సుమారు 13 గ్రామ పంచాయతీలు ఉండగా ఒకటి రెండు పంచాయతీలను మాత్రమే నిధులు కేటాయిస్తూ వారి కను చనులలో నిధులు స్వాహా చేసిన గ్రామస్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు తమ ఆధిపత్యాన్ని చలా ఇస్తూ గ్రామాల అభివృద్ధి పనుల గురించి పట్టించు కోవడం లేదని స్థానిక ప్రజలు ఆరోపణలుచేస్తున్నారు.కలసపాడు మండలంలోని గ్రామ పంచాయతీ



లలో గత ఐదు సంవత్సరాల కాలంలో నేటికీ గ్రామాలలో వీది రోడ్లపై మురికి నీరు నిల్వలు ఉండడంతో గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి ఇబ్బందులూ పడు తున్నా ఇప్పటికి ఎక్కడి మురికి నీరు నిల్వలు ఉండడంతో గ్రామీణ ప్రాంతాలలో ప్రజల అవస్థలు పంచాయతి సెక్రటరీ గానీ ప్రజా ప్రతినిధులు గానీ పట్టించు కున్న దాఖలాలు లేవని స్థానిక ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు .జిల్లా ఉన్నతా ధికారులు స్పందించి బాధ్యులైన అధికారుల పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## రామోజీరావు మృతి తెలుగు జాతికి తీరనిలోటు -ఏపీటీఎఫ్




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : ఈనాడు సంస్థల అధిపతి రామోజీరావు మృతి తెలుగుజాతికి తీరని లోటని ఎపిటిఎఫ్ రాష్టఉపాధ్యక్షుడు ఎ.శ్యాంసుందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పోరుమామిళ్ళ ప్రాంతీయ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్టఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డీ మాట్లాడుతూ రామోజీరావు పత్రికారంగానికి ఎనలేని సేవలు చేశారన్నారు. విలువలతో కూడిన జర్నలిజంను ప్రోత్సహించారన్నారు. తెలుగు భాష అభివృద్ధికి నిరంతరం కృషిచేశాడన్నారు. పేద ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేసేవాడన్నారు. తెలుగు జ్యాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా విస్తరింపచేయడంలో రామోజీపాత్ర ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధానకార్యదర్సులు ఖాదర్ భాష, శ్రీనివాసరెడ్డి, రాష్టకౌన్సిలర్లు క్రిష్ణారెడ్డి, గురయ్య, భాస్కరరెడ్డి, జిల్లాఉపా ధ్యక్షుడు బాలజ్యోజి, అబ్దుల్ సత్తార్, జిల్లాకార్యదర్సులు రామ్ భూపాల్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, జిల్లాకౌన్సిలర్లు ఆదిశేషారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమాత్య్ర పదవి రాముని వరించడంతో సంబరాలలో తెలుగు తమ్ముళ్లు



చిన్నమండెం మేజర్‌న్యూస్ : రాయచోటి నియోజకవర్గం ప్రజల చిరకాల స్వప్నం అమాత్య యోగం మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రూపంలో రావడంతో నియోజకవర్గ ప్రజలకు మరియు తెలుగు తమ్ముళ్ల ఆనందాలకు అవధులు లేవనే చెప్పవచ్చు ఆయన స్వగ్రామం అయిన చిన్నమండెం మండలం లో తమ ప్రాంత వాసికి రాష్ట్ర మంత్రివర్గంలో అవకాశం కల్పించడంతో మండల కేంద్రంలోని మఖాన్ వద్ద ఏర్పాటు చేసిన ఎల్ఈడి తర్వాత రాముడు ప్రమాణస్వీకారం చేస్తుండగా ఆయన అభిమానులు తెలుగు తమ్ముళ్లు బానా సంచాలు పేలుస్తూ.... కేక్ కట్ చేసుకుని మిఠాయిలు తినిపిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు రాయచోటి రామునికి నినాదాలు చేస్తూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న రాయచోటిని మన మాస్ లీడర్ యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాష్ట్రానికే పరిచయం చేశాడని సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఉదారతను చాటుకున్న యోగ సభ్యులు



బద్వేల్ మేజర్‌న్యూస్ : కాశీనాయన మండలంలోని ఓబులాపురం సమీపంలో గల సగిలేరు నది ఒడ్డున ఉన్న వివేకానంద సేవాశ్రమాన్ని కొమరోలు యోగ సెంటర్ సభ్యులు బుధవారం సందర్శించి , ఆర్థిక సహాయాన్ని అందించి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా యోగ గురువు ఉపాధ్యాయుడు బి. జయరామయ్య మాట్లాడుతూ మానసిక ఆరోగ్యానికి యోగ ఎలాగనో మానవ జీవితం సార్ధకత చేకూరాలంటే సమాజసేవ చేయడం వల్లే సాధ్యమవుతుందన్నారు. అనాథల పట్ల ఆపద్బాంధవుల్లా సేవలందిస్తున్న వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి, రామ తులసిలను ఆయన అభినందించారు. సమాజంలో మానవతా విలువలు కొరవడుతున్న నేటి తరుణంలో మంచానికి పరిమితమైన వారికి సైతం అన్ని తామై అండగా నిలవడం హర్షించదగ్గ విషయమన్నారు. మహోన్నతమైన సేవ చేస్తున్న వివేకానంద సేవాశ్రమానికి ప్రతి ఒక్కరం అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం యోగా సభ్యులందరూ కలిసి 61,700/- రూపాయలను విరాళంగా అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల పదవి విరమణ యోగా సభ్యుడు, ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్ల దంపతులను ఆశ్రమం నిర్వాహకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో యం. కళావతి, యం. విజయలక్ష్మి, బి. పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసిన బిజెపి నాయకులు డాక్టర్ శ్రీనివాసరాజు



రాయచోటి, మేజర్ న్యూస్: రాయచోటి తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే మండిపల్లిరాంప్రసాద్ రెడ్డిని బిజెపి నాయకులు డాక్టర్ బాలగిరి శ్రీనివాసరాజు కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం నాడు విజయవాడలో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవం హాజరై రాష్ట్ర మంత్రి వర్గంలో రాంప్రసాద్ రెడ్డికి చోటు దక్కడంతో ఆయన్ని కలిసి శాలవతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పేదల పక్షపాతియిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి ప్రాంత అభివృద్ధికి, కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి అసెంబ్లీ బిజెపి కో కన్వీనర్ నిర్మల్ కుమార్, చమర్తి మహేశ్వర రాజు ఉన్నారు.

## మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి మంత్రి ఇవ్వడం హర్షనీయమం

### మాజీ కోఆప్షన్ సభ్యులు సల్లావుద్దీన్



రాయచోటి, మేజర్‌న్యూస్ : రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంత్రిగా రావడం పట్ల రాయచోటి నియోజకవర్గ వాసిగా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మాజీ కోఆప్షన్ సభ్యులు సలావుద్దీన్ అన్నారు. బుధవారం పట్టణంలోని బండ్లపెంట దర్గాలో రాంప్రసాద్ రెడ్డికి మంత్రి పదవి రావడంపై ముస్లింలతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్న 30 సంవత్సరాల నుండి పరిచయం ఉందని మంత్రి పదవి రావడం పట్ల చాలా సంతోషమైన విషయమని ఈ ప్రాంత మరింత అభివృద్ధి అయ్యేదానికి చాలా ఉపయోగపడుతుందనన్నారు. గతంలో రాంప్రసాద్ రెడ్డి అక్క శ్రీలత ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు కూడా మండిపల్లె కుటుంబం వెంట తన నడవడం జరిగిందన్నారు.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి రాయచోటి ముస్లింలను నాలుగు సార్లు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకొని ముస్లింలను మోసం చేశారన్నారు. మండపల్లి కుటుంబం గతంలో కూడా ముస్లింలకు అండగా ఉండిందన్నారు. నియోజకవర్గంలో ఇంతవరకు మంత్రి పదవి ఎవరు చూడలేదన్నారు. నియోజకవర్గంతో పాటు జిల్లాను చరిత్రలో నిలిచిపోయే విధంగా రాంప్రసాద్ రెడ్డి అభివృద్ధిని చేస్తారన్నారు. రాబోయే రోజులలో ముస్లింలు అందరం కలిసి రాయచోటిని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవడానికి మనం కలిసి మెలిసి పనిచేస్తామన్నారు. అనంతరం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెన్నూరు అన్వర్ భాష మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా ఉన్న నాలుగు సార్లు గెలిచిన శ్రీకాంత్ రెడ్డిని రాంప్రసాద్ రెడ్డి ఓడించడం సంతోషకరమన్నారు. ఈ గెలుపును చంద్రబాబు నాయుడు గుర్తించి రాయచోటికి మంత్రి పదవి ఇవ్వడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు అడగకుండానే రాయచోటికి మంత్రి పదవి ఇవ్వడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఆసిఫ్ అలీ ఖాన్, మసూద్ అలీ ఖాన్, గయాజ్ అలీ ఖాన్, ఖాదర్ హుస్సేన్, భాష, వహీద్, గౌస్, దర్గా కమిటీ మెంబర్ ఇసాక్, తదితరులు పాల్గొన్నారు.

## బ్రౌన్ గ్రంథాలయానికి పుస్తకాల బహూకరణ



కడప ఎర్రముక్కపల్లె మేజర్ న్యూస్: జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల సుధారాణి తన భర్త బొక్కసం వెంకటర మణ(విశ్రాంత జిల్లా జడ్జి) జ్ఞాపకార్థం తిరుమల తిరుపతి దేవస్థానములు ముద్రించిన ఆంధ్రమహాభారతం 18 పర్వాలను సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.రామ ప్రసాదరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆచార్య తప్పెట రామప్రసాద రెడ్డి మాట్లాడుతూ సుధారాణి బహూకరించిన 18 పర్వాల పుస్తకాలను పాఠకులకు అందుబా టులో ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల కిశోర్ బాబు, బొక్కసం మహతి, ఎం.నాగరాజు, బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా.చింత కుంట శివారెడ్డి, డా.భూతపురి గోపాలకృష్ణ, గ్రంథాలయ సహాయ కులు ఎన్.రమేశ్‌రావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్. వెంకటరమణ, ఎం.మౌనిక, సిబ్బంది నీలకంఠేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. గ్రంథాలయానికి పుస్తకాలను బహూకరించిన ఆకుల సుధారాణిని యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య అభినందించారు.

## గంగమ్మ తల్లికి టెంకాయలు కొట్టిన టిడిపి నేతలు



సిద్ధవటం మేజర్‌న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నాలుగోసారి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు నేడు ప్రమాణ స్వీకారం చేయు శుభ సందర్భంగా సిద్ధవటం మండలం మాధవరం 1,2,3వార్డులు గ్రామ పంచాయతీ లోని తెలుగు యువత ఆధ్వర్యంలో నడివీధి గంగమ్మ తల్లి గుడి ఎదురుగా 101టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు తదనంతరం కేక్ కటింగ్ మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు కార్యక్రమం నిర్వహించి కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో బొడిచర్ల శ్రీనివాసులు, సామా శ్రీనివాసులు, మునగపాటి రఘు, చేపూరి బాలాంజనేయులు ఒంటిమిట్ట నాయకులు చింతగింజల సుబ్రమణ్యం,పొలిచర్ల గురుమోహన్,మామిళ్ళ చలపతి, అనమల నరసింహ, పల్లా శివ, బొడిచర్ల హరి, శ్రీరామదాసు లీలాకృష్ణయ్య, నాగరాజు, భీమిసెట్టి నాగభూషణం, శ్రీరామదాసు యానాదయ్య, రాజ, ఉదయ్ కుమార్, సీతారాం, మరియు ఇతర కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## చలన చిత్ర సాహితీ మూర్తి 'డా సినారె'

### ఆచార్య టి. రామప్రసాద రెడ్డి



కడప కల్చరల్ మేజర్‌న్యూస్: తెలుగు సాహిత్యా నికి ఎనలేని సేవ చేసి, 1988లో విశ్వంభర కావ్య రచనకు జ్ఞానపీఠ పురస్కారాన్ని పొంది ఆ పురస్కా రానికే వన్నె తెచ్చిన కవి డా సి.నారా యణ రెడ్డి అని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.రామప్రసాద రెడ్డి పేర్కొన్నారు. వైవీ యూ ఆధ్వ ర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధనా కేంద్రం బుధవారం సి.కె.సంపత్ కుమార్ పఠన మందిరంలో సినీ గేయ రచయిత డా॥ సి.నారా యణ రెడ్డి 7వ వర్ధంతిని నిర్వహించింది. ఈ సందర్భంగా ఆ కేంద్రం సంచా లకులు ఆచార్య టి.రామప్ర సాద రెడ్డి మాట్లాడుతూ ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం పర్యవే క్షణలో డా॥ సి.నారాయణ రెడ్డిఆధుని కాంధ్రకవి త్వం-సంప్రదాయములు, ప్రయోగములు' అనే విషయంపై పరిశోధన సాగిం చి, 1962లో పిహెచ్.డి. పట్టా పొందారన్నారు. 1963లో ఉస్మానియా విశ్వవి ద్యాలయం తెలుగుశాఖలో 'రీడర్' అయ్యారని, 1976లో ఆచార్యుల్కై 1981 వరకు ఆచార్యులుగా బోధన సాగిం చారన్నారు 1962 లోతెలుగు చలనచిత్ర రంగంలో అడుగుపె ట్టారని చెప్పారు ఆయన రాసిన పాటలు ఎంతో ప్రసిద్ధి చెంది మైలురాళ్ళుగా నిలిచాయన్నారు. కేంద్రం సహాయ పరిశోధకులు డా భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, చింత కుంట శివారెడ్డి లు మాట్లాడుతూ సినారె 85కు పైగా రచనలు చేశారని, మూడువేలకు పైగా చలనచిత్ర గీతాలు రాశారన్నారు. హైదరాబాదులోని డా బి.ఆర్.అంబేద్కర్ సారస్వత విశ్వవిద్యా లయానికి తొలి ఉపాధ్యక్షత వహించిన ఘనత సినారెదే అన్నారు. సినారె ప్రాంతీయ భేదం లేని కవి అని, 'తెలుగు జాతి మనది, నిండుగ వెలుగుజాతి మనది' అనే పాటతో ఆయన ఆ విషయాన్ని స్పష్టం చేశారన్నారు. ఈ కార్యక్ర మంలో జూనియర్ అసిస్టెంట్ ఆర్.వెంకట రమణ, సిబ్బంది సి.నీలకంఠేశ్వర్, హరికృష్ణ, యోవేవి తెలుగుశాఖ పరిశోధక విద్యార్థిని భారతి, పాఠకులు కె.రామసుబ్బయ్య, ఎం.సుదర్శన్ రెడ్డి, ఎం.చంద్ర, కె.వి.సురేష్‌బాబు, బి.శ్రీను పాల్గొన్నారు.

## కథోలిక క్రైస్తవ పితామహులు ఫాదర్ కంబ్లిష్



కడప సిటి మేజర్‌న్యూస్: జిల్లాలో కతోలిక క్రైస్తవ బీజాలు నాటి అవి విస్తారంగా ఫలించుటకు అహర్నిశలు కృషిచేసిన మహనీయుడు మరియాపు రం వ్యవస్థాపకులు ఫాదర్ కంబ్లిష్ జిల్లాలోని కతోలిక విశ్వాసుల గుండెలలో కొలువై ఉన్నారని, శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు మడగలం ప్రసాద్ అన్నారు. బుధవారం ఫాదర్ కంబ్లిష్ 55 వ, వర్ధంతిని పురస్క రించుకొని మరియాపురంలోని ఆయన ఘాట్ నందు సొసైటీ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఫాదర్ కంబ్లిష్ అత్యంత దూరదృష్టం కలిగి 90 సంవత్సరాలకు పూర్వమే నేటి ప్రస్తుత అవస రతలను గుర్తించి ఇప్పటికే కావలసినంత స్థలాన్ని ఆయన ఆ రోజుల్లోనే సేకరించారని చెప్పారు కంపలు ముళ్ళ పొదలతో నిండిన ఒక ప్రదేశానికి మరియా పురం అని నామకరణం చేసి అంచలంచల అభివృద్ధికి కారకుడ య్యాడని కొనియాడారు. లండన్ దేశంలో పుట్టి పెరిగిన ఆయన, భారత దేశానికి వచ్చి దేశ భాషను నేర్చుకొని కరువు ప్రాంతమైన రాయల సీమలోని ముఖ్యంగా కడప జిల్లాలో పేదలను ఆదరించి వారికి కూడు గూడు, విద్య వైద్యం, ఉపాధి అందించి పేద కుటుంబాలలో తండ్రి బాధ్యతను తీసుకున్నార ని తెలిపారు. నేటి రోజులలో కంబ్లిష్ ఫాదర్ ను ప్రతి ఒక్కరూ ఆద ర్శంగా తీసుకొని ఒక లక్ష్యంతో పని చేయాలని హితవు పలికారు అభివృద్ధి ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేస్తూ ప్రజల ఆదరాభిమానాలను చూరగొనాలని కోరారు ఫాదర్ క్రంబ్లిస్ మరణించినా విశ్వాసుల హృదయాలలో ఉన్నారని చెప్పారు ఆయన చేసిన సేవ చిరస్మరణీ యమని చెప్పారు ఈ కార్యక్ర మంలోకార్యదర్శి అయ్యూరి అబ్రహం, ఉపదేశి గ్రగోరి, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన అమీర్ బాబు



కడప అర్బన్ మేజర్ న్యూస్ తెలుగు దేశం పార్టీకి చెందిన కొత్తగా మంత్రి వర్గంలో బుధవారం విజయవాడలో ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులు కింజరపు అచ్చం నాయుడు ఎన్ ఎం డి ఫరూక్ మండిపల్లె రాంప్రసాద్ రెడ్డికి ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కడపకు చెందిన వివిఎస్ అమీర్ బాబు శు భాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం అంటే చంద్రబాబని తెలిపారు ఆయన నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పారు ఇందులో రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, కడప తెలుగు యువత నగరమాజీ అధ్యక్షులు.మేకల వెంకటేష్ యాదవ్, తెలుగు యువత నూర్ భాషా తదితరులు ఉన్నారు

## చురుగ్గా నైరుతి రుతుపవనాలు

మొదటిపేజీ తరువాయి

ఉంటాయి రిజర్వాయర్లు నిండినప్పుడే ఈ ప్రాంతంలోని గండికోట, మైలవరం, కెసి కెనాల్ రైతాంగానికి సాగునీరుకు ఇబ్బందులు లేకుండా ఉంటుంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు రైతన్నల్లో సంతోషాన్ని కలిగిస్తున్నాయి ఈ ఏడాది అయినపంట సాగులో మంచి దిగుబడులు వస్తాయన్న ఆశతో రైతాంగం ఉన్నారు నంద్యాల జిల్లాలో కురుస్తున్న వర్షాలకు కుందూనదిలో రాజోలి ఆనకట్ట నుండి 1750 క్యూసెక్కుల వర్షపు నీరు ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాల వల్ల గురువారం నాటికల్లా ఇంకా కొద్దిగా ఎక్కువ వర్షం నీరు నదిలో ప్రవహించే అవకాశం ఉంది

## ప్రధాన గ్రంథాలయ శాఖకు మైక్ వితరణ

### దాతలను అభినందించిన ఆర్.వసంతకుమారి



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని తిరుపతి రోడ్డులో గల ప్రధాన శాఖ గ్రంథాలయానికి ఉపయోగకరమైన మైకును బహుమతిగా ఇచ్చారు. బుధవారం సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.మునిగోపాలకృష్ణ సూచనల మేరకు ఆర్బీఐ సిబ్బంది పూర్ణిమ మరియు శ్రీనివాసులు గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారికి అంద జేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధికి దాతలు సహకారం మరువలేనిదన్నారు. గ్రంథాలయంలో ఏవైనా సమావేశాలు, గ్రంథాలయ వారోత్సవాలు,వేసవి శిక్షణ తరగతులు నిర్వహించుకునేందుకు మైక్ అవసరం ఉండేదన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.మునిగోపాలకృష్ణ దాతలు పూర్ణిమ, శ్రీనివాసులు సహకారంతో మైకును గ్రంథాలయానికి అందజేయడం హర్షణీయమన్నారు. అనంతరం దాతలు మాట్లాడుతూ గ్రంథాలయంలో మానవుని మేధస్సుకు,నిరుద్యోగులకు ఉపయోగపడే అనేక పుస్తకాలు అందు బాటులో ఉన్నాయన్నారు. గ్రంథాలయం ఒక దేవాలయంగా వారు అభివర్ణించ ారు. భవిష్యత్తులో గ్రంథాలయ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి,విశ్రాంత ఉపాధ్యాయులు రెడ్డెప్ప మరియు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు పాలనతో ఏపీలో అభివృద్ధి పరుగులు పెడుతుంది

### కంచర్ల శ్రీనివాసులు నాయుడు కుటుంబంచే హోమం



మదనపల్లె, మేజర్‌న్యూస్ : ప్రజాపాలన ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడుకే సాధ్యమని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర నూతన మంత్రివ ర్గానికి సైనిక సంఘం మాజీ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు,టిడిపి నాయకులు కంచర్ల చింటూ శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి విజయ భేరి, చంద్రబాబునాయుడు ఏపీకి నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కంచర్ల శ్రీనివాసులు నాయుడు,కంచర్ల చింటూ ఆధ్వ ర్యంలో నిమ్మనపల్లె సర్కిల్ వద్ద హోమం,విజయహారతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మాజీ సైనిక ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా కంచర్ల శ్రీని వాసులు నాయుడు కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించి హో మం నిర్వహించి,విజయ హారతి ఇచ్చి ప్రజా సంక్షేమానికి పాటుపడాలని కోరు కున్నారు. ఈ సందర్భంగా కంచర్ల శ్రీనివాసులు నాయుడు,కంచర్ల చింటూ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు నిండునూరేళ్లు ఆయురారోగ్యలతో రాష్ట్రా నికి ప్రజాపాలన అందించాలని కోరుకున్నారు. రాష్ట్ర ప్రజానీకం సంక్షేమాన్ని, అభివృద్ధిని కోరుతూ స్ఫూర్తిదాయకమైన విజయం అందించారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎలాంటి డిమాండ్లు లేకుండా మద్దతు ఇచ్చిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్,బిజెపి రాష్ట్ర అధ్యక్షు రాలు పురందేశ్వరిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందాలని,చంద్రబాబునాయు డు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాల తో వుండాలని,ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రజల మన్ననలు పొందా లని, రాష్ట్ర మంత్రి వర్గం ప్రజా శ్రేయస్సుకు పాటుపడాలని హోమం, అనంతరం నిర్వహించిన పూర్ణాహుతి సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## ఏపీ సీఎంగా చంద్రబాబు,మంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రమాణం

### కొర్రపాటి శివాస్వామి ఆధ్వర్యంలో మిన్నంటిన సంబరాలు



మదనపల్లె, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రిగా కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకొని బుధవారం మదనపల్లె పట్టణంలో సంబరాలు అంబరాన్నంటాయి. ఈనేపథ్యం లో కూటమి నేత నక్కలదిన్నెకు చెందిన కొర్ర పాటి శివాస్వామి ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భా గంగా నక్కలదిన్నెలో పెద్దఎత్తున టపాకాయలు కాల్చి,మిఠాయిలు పంచిపె ట్టారు. అలాగే భారత ప్రధాని నరేంద్ర మోదీ,రాష్ట్ర మంత్రి పవన్ కళ్యాణ్ ల కటౌట్లు,బ్యానర్లు ఏర్పాటు చేసి,పూలమాలలతో ముంచెత్తి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అదేవిధంగా ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని ప్రసారం చేయించారు. ముఖ్యంగా పెద్దసంఖ్యలో కూటమి నేతలు,అభిమానులు హాజరై ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని తిలకించారు. జై పవన్ కళ్యాణ్,కాపుల ముద్దుబిడ్డ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. దీంతో స్థానికంగా పండుగ వాతావరణం నెలకొంది. పార్టీ శ్రేణులు, అభిమా నులు ఆనందంలో మునిగితేలారు. ఈ సందర్భంగా కొర్రపాటి శివాస్వామి మాట్లాడుతూ కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న నేపథ్యంలో పెద్దఎత్తున సంబరాలు నిర్వహించినట్లు చెప్పారు. దీంతో కాపుల కళ నెరవేరిందని సంతోషం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు,మంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఏపీ సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు బండి ఆనంద్, కత్తి శ్రీనివాసులు, నవీన్, నరేంద్ర, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య

# రాముడికి మంత్రి పదవి పట్ల హర్షం



వీరబల్లి: మేజర్ న్యూస్ : రాయచోటి నియోజక వర్గంకు మొదటిసారి మంత్రి పదవి దక్కడంతో రాజంపేట నియోజకవర్గ టీడీపీ నాయకుడు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి, విఆర్డీఎస్ సురేంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ సామాజిక వర్గాల సమీకరణ పార్టీ పరంగా వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుని రానున్న ఎన్నికల్లో జిల్లాలో బలమైన క్యాడర్ నిర్మించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి మంత్రి పదవి ఇచ్చినట్లు స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. రాష్ట్రంలో రాయచోటి నియోజకవర్గం రాష్ట్ర రాజకీయాల్లో వైసిపి పార్టీలో రెండో పులివెందులగా పేరొందిన ప్రాంతమని అలాంటి కంచుకోటను ఈ ఎన్నికల్లో బ్రద్దలు కొట్టిన రాముడికి ఈ మంత్రి పదవి వరించిందని చెప్పవచ్చున్నారు. ఎన్నో ఏళ్లుగా రాయచోటి నియోజకవర్గ ప్రజలకు మండిపల్లి ట్రస్ట్ ద్వార ఏంతో మంది పేద మహిళల పెళ్ళిలకు, విద్యార్థుకు, జిల్లా వ్యాప్తం గా ఎన్నో దేవాలయాల అబివృద్ధికి ఆర్థిక సహాయాలు చేశారని తెలిపారు. ఆయన మంత్రి పదవి ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసి స్వీట్లు పంచిపెట్టారు.

# ప్రజలకు అందుబాటులో ఆహార భవన్



కడప కల్చరల్ మేజర్ న్యూస్ : నగరంలోని మురళి థియేటర్ వద్ద ఆహార భవన్ నాగరాజ్ పేట నందు కార్పొరేటర్ తుంగ విజయలక్ష్మి తుంగ రవీంద్రారెడ్డి (ఐస్ క్రీమ్ రవి) లు పూజా కార్యక్రమాలతో బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ మా ఆహార్ భవన్ హోటల్ నందు ప్యూర్ విజ్ మిల్స్ అండ్ కర్రీస్ తోపాటు ఇడ్లీ, వడ, పూరి, పొంగల్ మొదలగు అన్ని రకముల టిఫిన్ లభించునున్నారు. అలాగే పప్పు, సాంబారు, రసం, వెజ్ పల్వా, లెమన్ రైస్, భోజనము రుచికరమైన వంటకాలతో లభించును అన్నారు. ఆర్డర్లతో కూడిన అవుట్డోర్ క్యాటరింగ్ సౌకర్యం కలదు అన్నారు. కడప నగర ప్రజలు మా ఆహార భవన్ హోటల్ ను సందర్శించి మమ్మల్ని ఆశీర్వదించి మా వ్యాపార అభివృద్ధికి తోడ్పడుగలరని కోరారు. ఈ కార్యక్రమంలో నగరంలోని ప్రముఖ నాయకులు, నాయకురాలు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, బంధువులు, మిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చంద్రబాబు మంత్రివర్గంలో మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డికి చోటు

## టిడిపి సీనియర్ నేత అనంత రామచంద్ర హర్షం



మదనపల్లె, మేజర్న్యూస్ : రాయచోటి నియోజకవర్గం ఎమ్మెల్యే మండి పల్లి రాం ప్రసాద్ రెడ్డికి చంద్రబాబు నాయుడు మంత్రి మండలిలో చోటు కల్పించడం శుభసూచకమని మదనపల్లి పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు అనంత రామచంద్ర (సొసైటీ) హర్షం వ్యక్తం చేశారు.బుధవారం విజయవాడలో మంత్రిగా ప్రమాణం చేసిన మండిపల్లె రాంప్రసాద్ రెడ్డిని ఉదయం ఆయన యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,వేమయ్య,వినోద్,ప్రభాకర్ తదితరులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సొసైటీ రామచంద్ర మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో మండిపల్లి కుటుంబా నికి మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయన్నారు.నిరంతరం ప్రజల శ్రేయస్సు కోరే ఆ కుటుంబం నుండి రాంప్రసాద్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి చేపట్టడం ప్రజల అదృష్టమన్నారు.ఇక నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృ ద్ధిలో ముందంజ వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.15 ఏళ్ల తర్వాత అటు రాయచోటి నియోజకవర్గంలో రాంప్రసాద్ రెడ్డి,ఇటు మదనపల్లి నియోజక వర్గంలో మహమ్మద్ షాజహాన్ బాషా టిడిపి తరఫున విజయం సాధించడం గర్వకారణమన్నారు.వారికి మరియు రాష్ట్రంలో నూతనంగా కొలువుదీరిన కూటమి ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,జనసేన అధినేత మంత్రి పవన్ కళ్యాణ్,ఇతర మంత్రులకు శుభాకాంక్షలు తెలియజేస్తు న్నామన్నారు.

# హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో రైతులు,ప్రజలకు అన్నదానం



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని నీరుగట్టువారిపల్లి టమోటో మార్కెట్ వద్ద హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో రాటకొండ విజయ్ భాస్కర్ నాయుడు పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని అన్నదాన వితరణ నిర్వహించారు.ఈ సందర్భంగా రాటకొండ విజయ్ భాస్కర్ నాయుడు మాట్లాడుతూ మదనపల్లి చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎన్నో సేవలు అందిస్తున్న హెల్పింగ్ మైండ్స్ సేవలు అభినందనీయమని కొనియాడారు.తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆర్భాటాలు లేకుండా టమాటో మార్కెట్ వద్ద కర్షక,కార్మికులు యొక్క ఆకలి తీర్చాలని అన్నదాన వితరణ నిర్వహించినట్లు పేర్కొన్నారు.భవిష్యత్తులో హెల్పింగ్ మైండ్స్ సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాటకొండ రోజా సెల్వమని,రాటకొండ శ్రావ్య,పురందర్,హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్,సభ్యులు సాదిక్,సాంబ తదితరులు పాల్గొన్నారు.

# కారు బోల్తా.. భార్యాభర్తలకు తీవ్ర గాయాలు



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : డ్రైవర్ నిద్రపోవడంతో కారు బోల్తా పడి భార్యా భర్తలు తీవ్రంగా గాయపడ్డారని ముదివేడు ఎస్ఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఎస్సై కథన మేరకు.. నంద్యాల జిల్లా, ఆళ్లగడ్డ కు చెందిన దంపతులు కుమారస్వామి రాజు(62) భార్య జయలక్ష్మి (56) సొంత పనిపై బాడుగ కారులో బెంగుళూరుకు బయలు దేరారు. కారు మార్గ మధ్యంలోని కురబలకోట మండలం, ముదివేడు గురుకుల పాఠశాల వద్దకు రాగానే, డ్రైవర్ రాజు నిద్రపోవడంతో కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికలు గుర్తించి 108 మనోహర్ కు సమాచారం అందించడంతో వారు బాధితులను వెంటనే మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి వ్యక్తులు భాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించడంతో కోలు కుంటున్నట్లు తెలిపారు.

# బి. కొత్తకోటలో టీడీపీ శ్రేణుల సంబరాలు



బి.కొత్తకోట, మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం సందర్భంగా బి. కొత్తకోటలో బుధవారం తెలుగు దేశం, బిజెపి, జనసేన పార్టీ నాయకులు అంగరంగ వైభవంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బి. కొత్తకోట పట్టణం లోని జ్యోతి బస్టాండ్లో సీఎం చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమాన్ని ప్రజల వీక్షించేందుకు పార్టీ నాయకులు డిజిటల్ స్క్రీన్ ను ఏర్పాటు చేశారు. స్థానిక బావిలో గంగ భవాని ఆలయం వద్ద టీడీపీ యువ నాయకులు ఫాజిల్ ఖాన్ ఆధ్వర్యంలో 116 టెంకాయలు కొట్టి మొక్కు లు తీర్చుకున్నారు. స్వర్గీయ ఎన్టీఆర్, పీఎం నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి పవన్ కళ్యాణ్, చిత్రపటాలకు కూటమి నాయకులు పాలా భిషేకం చేశారు. ఈ సందర్భంగా జ్యోతి బస్టాండులో కూటమి నాయకులు భారీ ఎత్తున బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి పంచిపెట్టి, చంద్రబాబు నాయు డు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి రెడ్డి, నియోజకవర్గ పోల్ కోఆర్డి నేటర్, మాజీ సర్పంచ్ కుడుం శ్రీనివాసులు, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యని ర్వాహక కార్యదర్శి ఎండి మస్తాన్, మాజీ ఉపసర్పంచ్ సెమీవుల్లా, టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి హాజరైన తెదేపా శ్రేణులు

## టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు



కురబలకోట, మేజర్న్యూస్ : విజయవాడ గన్నవరం దగ్గర బుధవారం కన్నుల పండుగగా జరిగిన చంద్రబాబు నాయుడు 4వ సారి ముఖ్యమంత్రిగా చేసిన ప్రమాణస్వీకార మహోత్సవానికి తంబళ్లపల్లి నియోజకవర్గం టిడిపి నాయకులతో కలిసి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు హాజరయ్యారు.మాజీ పెద్దమండ్యం మండల అధ్యక్షులు సిద్దవరం ప్రసాద్, సిద్దా భాస్కర్ నాయుడు,సూరి తదితరులతో కలసి విజయవాడకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గుత్తికొండ త్యాగరాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుం దన్నారు. రాజధాని అమరావతి,పోలవరం ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిచేసుకుని ఏపీ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రతి గడపకు అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలన ప్రజాభిమానాన్ని చూరగొం టుందని ఆయన స్పష్టం చేశారు.

# వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధైర్య పడవద్దు

## మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం ఉదయం సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్సార్సీపి పార్టీ ఓటమి తమను ఎంతగానో బాధించిందని పార్టీ ఓటమిపాలైందని ఎవరు అధైర్య పడవద్దని పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని తెలిపారు. టీడీపి నాయకుల ప్రలోభాలకు ఎవరు లొంగవద్దని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన పాడా ఇకపై ఉండొచ్చు ఉండకపోవచ్చు అని అన్నారు. ప్రస్తుతం ఏర్పడ్డ కొత్త ప్రభుత్వం పాడాను అలాగే ఉంచి పులివెందుల ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. ప్రతిపక్షం అనేది మనకు కొత్తేమీ కాదని జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో తప్పకుండా మళ్లీ అధికారంలోకి వస్తామని అంతవరకు నాయకులు, కార్యకర్తలు సమన్వయం పాటించాలని అన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ 800 కోట్ల రూపాయలతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల మున్సిపాలిటీ ని అభివృద్ధి చేశారని ప్రస్తుతం కొద్ది శాతం మేర అభివృద్ధి పనులు చేయవలసి ఉందని కొత్త ప్రభుత్వం అభివృద్ధి పనులను యధాతథంగా కొనసాగిస్తుందో లేదో అని అనుమానం గా ఉందని పేర్కొన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏ బేషజాలకు పోకుండా కుప్పం ను ఏ విధంగా అభివృద్ధి చేశారో. ఇక్కడ కూడా అదే విధంగా అభివృద్ధి చేస్తే బాగుంటుందని అన్నారు. తెలుగుదేశం నాయకులు చేసే దాడులకు ఎవరు అధైర్యపడవద్దని ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని కార్యకర్తలు ఎవరు కూడా ప్రలోభాలకు లొంగవద్దని పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పులివెందుల మున్సిపాలిటీకి సంబంధించి అభివృద్ధి కార్యక్రమాల అజెండాను కౌన్సిల్ ముందు ఉంచి వాటిని ఆమోదింప చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

# జనసేనాని ప్రమాణస్వీకారం సందర్బంగా జనసైనికుల సంబరాలు




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ రాష్ట్ర మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేసిన సందర్బంగా స్థానిక శివాలయం కూడలిలో జన సైనికులు బాణా సంచా పేల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన కా ర్యక్రమాల కమిటీ ఎస్..జిలాన్ బాషా సభ్యులు, జనసేన నాయకులు రామజిప్రసాద్, విజయ కుమార్ తదితరులు జనసైనికులు పాల్గొన్నారు.

# నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అభినందనలు



కలసపాడు మేజర్ న్యూస్ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రాజకీయ దురంధరుడు పట్టుదలకు మారుపేరైన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు .

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కనీవినీ ఎరుగని రీతిలో అధికార వైసిపి పార్టీని మట్టి కరిపించి అసెంబ్లీలో అడుగుపెట్టలేని స్థితికి చేరుకుండే విధంగా ప్రజలను చైతన్యవంతం చేసి ప్రజా తీర్పుకు ఎదురేలేదన్నట్లు తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజార్టీని ఇచ్చి రాష్ట్ర ప్రజలు మరోసారి నారా చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిని చేయడంలో ప్రజల తీర్పుకు ఏ ఒక్కరూ అడ్డంకి కారంటూ ప్రజలు ఎంతో ఆనంద ఉత్సవాలతో నారా చంద్రబాబు నాయుడును రాజకీయరంగంలో తలపండిన మహోన్నతుడు రాష్ట్రంలో అట్టడుగున ఉన్న తెలుగుదేశం పార్టీని ఊపిరాడని పరిస్థితిలో ప్రణాళిక బద్ధంగా నాయకులను ప్రజలను ఎమ్మెల్యేలను ఎంపీలను ఏకం చేసి అందరూ ఐకమత్యంతో పార్టీని గట్టెక్కించాలన్న నినాదంతో పిలుపునివ్వడంతో ప్రతి కార్యకర్త ఓటరు నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు కష్టపడి పార్టీని బ్రతికించుకున్నారని మరోసారి అధికారంలోకి తెచ్చారని కలసపాడు మండలం సింగరాయపల్లె గ్రామాని కి చెందిన టిడిపి నాయకులు యంబడి కిరణ్ ఓసూరి రమేష్ తలారిన రసయ్య యూత్, ఆధ్వర్యంలో యువకులు గ్రామాల ప్రజలు,యూత్ ఆధ్వర్యంలో సహబంతి బోజనాలు ఏర్పాటు చేశారు.

# లింగాలలో టీడీపి నాయకుల సంబరాలు



లింగాల. మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా టీడీపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా పులివెందుల నియోజకవర్గం లోని లింగాల మండల కేంద్రంలో టీడీపి నాయకులు కార్యకర్తలు, పటాకులు పేల్చి స్వీట్లు పంచుకున్నారు. తమ అభిమాన నాయకుడు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ఆనందోత్సాహంలో చంద్రబాబు నాయుడు జిందాబాద్, టీడీపి జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ నాయకులు, కార్యకర్తలు తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# సంబరాలు చేసుకున్న జనసేన నాయకులు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేసి మంత్రి పదవి స్వీకరించిన సందర్భంగా బుధవారం పోరుమామిళ్ల పట్టణంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకురాలు శీలంశెట్టి లక్ష్మయ్య సతీమణి విజయలక్ష్మి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు లకిడి వంశి, మున్నూరు పవన్ కళ్యాణ్, నగిరి రమణ, నగిరి పవన్, లకిడి చరణ్, శీలంశెట్టి విజయలక్ష్మి, లకిడి శ్రీరాములు మరియు కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ బిజెపి, జనసేన,తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కూటమిలో జనసేన పార్టీ విజయం సాధించిందన్నారు. జనసేన పార్టీ అధినేత పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేశారన్న సంతోషంతో సంబరాలు చేసుకున్నమన్నారు.

# చంద్రబాబు ప్రమాణ స్వీకారం పై జోరుగా సంబరాలు



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె మండలంలో బుధవారం ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా మండల వ్యాప్తంగా తెలుగుదేశం కూటమి నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. తంబళ్లపల్లె క్రాస్ రోడ్‌లో టిడిపి నాయకులు పురుషోత్తం, సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఎన్నడూ లేని విధంగా భారీగా బాణసంచా పేల్చి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వాలు వర్ధిల్లాలి నినాదాలతో ఆ ప్రాంతం మారు మ్రోగింది. అదేవిధంగా జోగువాని బురుజులో రమణారెడ్డి, ఈశ్వర్ రెడ్డి ల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి బాణసంచా పేల్చారు. తంబళ్లపల్లి మాజీ ఎంపీపీ నాగరత్నా రెడ్డప్ప ఆధ్వర్యంలో చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేయడం తో ఆంధ్ర రాష్ట్రం స్వర్ణాంధ్రగా మారడం ఖాయమని సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని కోసువారిపల్లె, ముద్దలదొడ్డి, ఎద్దుల వారి పల్లి, ఎర్రసానిపల్లి, గుండ్లపల్లి, జుంజురపెంట, ఆర్ ఎన్ తాండ, కొటాల, రెడ్డి కోట, కోటకొండ, కుక్కరాజుపల్లి, కన్నెమడుగు, పరసతోపు పంచాయతీలలో చంద్రబాబు సీఎంగా ప్రధాన స్వీకారం సందర్భంగా కేకులు కట్ చేసి, బాణ సంచాలు పేల్చి సీఎం చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వాలు వర్ధిల్లాలి నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో శివకుమార్ నాయుడు,గట్టుమీద శంకర్ రెడ్డి, తెలుగు యువత నరసింహులు, చలపతి నాయుడు, రెడ్డప్ప, బాలకృష్ణారెడ్డి, మస్తాన్ రేణుమాకులపల్లి పక్రుల్లా రియాజ్, మండల జనసేన నాయకుడు ఎద్దుల వారి కోట నరసింహులు, మురళి, టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పందిరి పైనుంచి పడి రైతుకు తీవ్ర గాయాలు



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : వరి గడ్డి వామి వేస్తుం డగా పందిరి పైనుంచి కింద పడి రైతు చౌడరెడ్డి తీవ్రంగా గాయపడ్డట్లు పిటిఎం పోలీసులు బుధవారం మీడియాకు తెలిపారు. అన్నమయ్య జిల్లా, పీటీఎం మండలం, తుమ్మరకుంట గ్రామం, కాప్పల్లెకు చెందిన రైతు చౌడరెడ్డి (49) ఇంటి ముందు పందిరిపై గడ్డి వామి వేస్తుండగా, నిచ్చిన జారి ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. ఈ ఘటనలో కాళ్లు, చేతులు విరిగి తీవ్రంగా గాయపడ్డ బాధితున్ని కుటుంబీ కులు 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. అయినా ఆరోగ్యం కుదుట పడలేదని డాక్టర్లు తిరుపతికి వెళ్లాలని సూచిం చడంతో కుటుంబీకులు అతన్ని వెంటనే తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు.